# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ -500 004

**హైదరాబాద్ గారి ముందు**

ఫైల్ నెం:

కేసు నెం:

గౌరవ కమిషన్ గారి ముందు 2016-17కి సంబంధించిన టారీఫ్ రేట్లపైన, విద్యుత్ సరఫరా పైన గల అభ్యంతరాలను తెలియజేయుటకు దిన పత్రికల ద్వారా అభ్యంతరాలను తెలుపుటకు ప్రకటన జారీ చేశారు.

నేను, సారంపల్లి మల్లారెడ్డి, తండ్రి.కృష్ణారెడ్డి, ఇంటి నెం. 1-1-60/2, ఆర్టీసి క్రాస్‌రోడ్స్, ముషీరాబాదు, హైదరాబాద్ - 500 020. గౌరవ కమీషన్ ముందు కొన్ని ప్రస్తావనలను మరియు సూచనలను తమరి దృష్టికి తెస్తున్నాను.

ఈ సూచనలతో పాటు, బహిరంగ విచారణకు నన్ను ఆహ్వానించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు

తమ విధేయుడు

**(సారంపల్లి మల్లారెడ్డి)**

**ఉపాధ్యక్షులు, అఖిలభారత కిసాన్‌సభ**
ఇం.నెం. 1-1-60/2, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,
ముషీరాబాదు, హైదరాబాద్ -20
సెల్ నెం. 9 4 9 0 0 9 8 6 6 6
ఫాక్స్ : 040-27601001

తేది: 16.03.2016

హైదరాబాద్.

CHAIRMAN RESI...
No : 327
DATE : 28/3/16

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం.11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ -500 004

హైదరాబాద్ గారి ముందు

ఫైల్ నెం:

కేసు నెం:

## అ ఫి డ వి ట్

1. చీఫ్ జనరల్ మేనేజర్, తెలంగాణట్రాన్స్‌కో, రూమ్‌నెం.445, 4వ అంతస్తు, విద్యుత్ సౌధా, హైదరాబాద్ -500082.

మరియు

1. చీఫ్ జనరల్ మేనేజర్ కమర్షియల్, తెలంగాణసిపిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీస్, 2వ అంతస్తు మింట్ కాంపౌండ్, హైదరాబాదు. -500063.
2. చీఫ్ జనరల్ మేనేజర్ ప్రాజెక్టు అండ్ ఆర్.ఎ.సి తెలంగాణఎన్‌పిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీస్, ఇంటినెం. 2-5-31/2, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్ జిల్లా -506001.

నేను, సారంపల్లి మల్లారెడ్డి, తండ్రి. కృష్ణారెడ్డి, ఇంటి నెం. 1-1-60/2, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాదు, హైదరాబాద్ -500 020. గౌరవ కమిషన్ ముందు కొన్ని ప్రస్థావనలను మరియు సూచనలను తమరి దృష్టికి తెస్తున్నాను. బహిరంగ విచారణలో వీటికి అవకాశం కల్పించాలని, ప్రత్యక్షంగా పాల్గొనుటకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఇట్లు

తమ విదేయుడు

(సారంపల్లి మల్లారెడ్డి)

**ఉపాధ్యక్షులు, అఖిలభారత కిసాన్‌సభ**
ఇం.నెం.1-1-60/2, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,
ముషీరాబాదు, హైదరాబాద్ -20
సెల్ నెం.9 4 9 0 0 9 8 6 6 6
ఫాక్స్ : 040-27601001

తేది: 16.03.2016

హైదరాబాద్.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్

డోర్ నెం.11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, లక్డి-కా-పూల్, హైదరాబాద్ -500 004

హైదరాబాద్ గారి ముందు

ఫైల్ నెం:

కేసు నెం:

ప్రస్తావన అంశాలు :

1. డి.ఎస్.ఎమ్. అమలులో డిస్కాంల నిర్లక్ష్యం గురించి
2. వాస్తవ విద్యుత్ వినియోగం అంచనా వేయుట
3. విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారికి పరిహారాలు చెల్లించుట
4. డిస్కాంల నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, పంపుసెట్లు కాలిపోవడం.
5. ట్రాన్స్ మిషన్ - కాలం గతించిన కండెక్టర్‌పై విద్యుత్ సరఫరా చేయడం వల్ల వస్తున్న నష్టాలు
6. నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయాలి.

పై అంశాలకు సంబంధించిన వివరాలు ఈ దిగువ ఇస్తున్నాం. వీటిని పరిశీలించి అమలు జరుపుటకు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ఆదేశించవలసిందిగా గౌరవ కమిషన్‌ను కోరుతున్నాను.

1. డి.ఎస్.ఎమ్. అమలులో డిస్కాంల నిర్లక్ష్యం గురించి

డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ విధానం రూపొందించి దశాబ్దకాలం గడిచింది. కాని డిస్కాంలు దానిని అమలు చేయుటలో పూర్తి నిర్లక్ష్యం కొనసాగిస్తున్నారు. కెపాసిటర్‌లు చాలా పంపుసెట్లకు బిగించలేదు. కొత్తగా కనక్షన్ పొందిన రైతులకు పోల్స్, కండక్టర్ ఇవ్వకపోవడంవలన 2-3 పోల్స్ దూరం సర్వీస్ వైర్‌పై మోటార్లు నడిపిస్తున్నారు. కొత్త కనక్షన్ ఇవ్వడానికి కాలయాపన జరుగుతున్నది.

గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతన్న కరువులో లక్షలాది పంపుసెట్లు పని చేయడంలేదు. కాని, విద్యుత్ వినియోగంలో వాటి కూడా చూపుతున్నారు. వాస్తవంగా పని చేస్తున్న పంపుసెట్ల నమోదు డిస్కాంలవద్ద లేవు. ఆన్‌లైన్‌లో పెట్టామని చెప్పినప్పటికీ ప్రస్తుత పరిస్థితికాక పాత వివరాలు పెడుతున్నారు. వాస్తవంగా పని చేస్తున్న పంపుసెట్ల సర్వే చేపట్టాలని చాలా కాలంగా కోరుతున్నాము. డిస్కాంలు అందుకు సుముఖంగా లేవు. డి.ఎస్.ఎమ్.లో చెప్పిన స్టాండర్స్ అమలు జరుపకపోవడానికి కారణాలు సహేతుకంగా తెలియజేయాలి.

2. వాస్తవ విద్యుత్ వినియోగం అంచనా వేయుట

ఏయే రంగానికి ఎంత విద్యుత్ వాస్తవ వినియోగం అవుతుందో చెప్పలేనిస్థితిలో డిస్కాంలు ఉన్నాయి. వ్యవసాయరంగాన్ని, విద్యుత్ చౌర్యాన్ని, ప్రసార, పంపిణీ నష్టాలను తగ్గించి చూపడానికి ప్రయత్నాలు చేస్తున్నారేతప్ప వాస్తవ పరిస్థితిని రికార్డు చేయడంలేదు. వ్యవసాయ పంపుసెట్లకు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలన్న నిబంధన పూర్తిగా అమలు కాలేదు.

3. విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారికి పరిహారాలు చెల్లించుట

విద్యుత్ శాఖ లోపాలవలన మరణించిన వారికి, మరణించిన పశువులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వడంలేదు. పెండింగ్‌లో లేదా తమ లోపం కాదని త్రోసిపుచ్చడం జరుగుతున్నది. దీనిపై ఎలాంటి న్యాయ విచారణ జరగడంలేదు. గౌరవ రెగ్యులేటరీ కమీషన్ ఈ ప్రమాదాలపై ప్రత్యేకంగా ఒక కమీషన్ ద్వారా సర్వే చేయించాలని కోరుతున్నాను.

4. డిస్కాంల నిర్లక్ష్యం వలన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, పంపుసెట్లు కాలిపోవడం.

సబ్-స్టేషన్‌లలో ఉండాల్సిన 6గురు సిబ్బందికి తక్కువగా ఉన్నారు. లైన్‌మెన్ పోస్టులు చాలాకాలంగా ఖాళీగా ఉంటున్నాయి. అయినప్పటికీ డిస్కాంలు వారికి వేతనాలు ఇస్తున్నట్లు టారీఫ్ పెంపుదల చేసి వినియోగదారులపై భారాలు వేస్తున్నారు. నిర్థిష్ట నియమాకం ప్రకారం సిబ్బందిని నియమించాలని డిస్కాంలను ఆదేశించగలరు. ట్రాన్స్‌ఫార్మర్లకు ఎబి స్విచ్‌లు ఉండవు. ట్రాన్స్‌ఫార్మర్

చుట్టూ గడ్డి, గాదం పెరిగి ఉంటుంది. ఎర్తింగ్ ఉండదు. వీటి ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వాటి ఫలితంగా పంపుసెట్లు కాలిపోతున్నాయి. వేల రూపాయలు వ్యయం చేసి తిరిగి పంపుసెట్‌లు బాగుచేయించుకోవడం చేతకాక పంటనే వదిలి వేస్తున్నారు. విద్యుత్ సరఫరా వైఫల్యం వలన జరుగు పంట నష్టాలకు డిస్కాంలనే బాధ్యులను చేయాలి.

5. ట్రాన్స్ మిషన్ – కాలం గతించిన కండక్టర్‌పై విద్యుత్ సరఫరా చేయడం వల్ల వస్తున్న నష్టాలు

ట్రాన్స్ మిషన్ కండెక్టర్‌లు 30–35 సంవత్సరాల క్రితం వేసిన వాటితోనే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఫలితంగా సరఫరా నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయి. చాలా పంపుసెట్లకు 5–6 పోల్స్ దూరం సర్వీస్ వైరుతో రైతులకు కనెక్షన్లు ఇచ్చారు. దీనివల్ల లో ఓల్టేజ్ సమస్య వస్తున్నది. 20 సంవత్సరాలు కాలం గతించిన కండక్టర్‌ను మార్చడానికి దెబ్బతిన్న స్తంబాలను తిరిగి కొత్తవి వేయడానికి రెగ్యులేరీ కమీషన్ ఆదేశాలు ఇవ్వాలి.

6. నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయాలి.

విద్యుత్‌సంస్థల నిర్వహణ సమీక్షకు సబ్–స్టేషన్ వారి కమిటీలు, మండల స్థాయి కమిటీని వేయాలి. రాష్ట్రస్థాయిలో అఖిల పక్షకమిటీ వేయాలి. ఇందుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాం.

పై అంశాలతో పాటు మరికొన్ని అంశాలను మీ ముందు ప్రత్యక్షంగా చెప్పదలచుకున్నాను కావున అవకాశం ఇవ్వగలరని కోరుచున్నాను.

ఇట్లు

తమ విదేయుడు

**(సారంపల్లి మల్లారెడ్డి)**

**ఉపాధ్యక్షులు, అఖిలభారత కిసాన్‌సభ**
ఇం.నెం. 1-1-60/2, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,
ముషీరాబాదు, హైదరాబాద్ –20
సెల్ నెం.9 4 9 0 0 9 8 6 6 6
ఫాక్స్ : 040–27601001

తేది: 16.03.2016
హైదరాబాద్.